## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, ఏప్రిల్ 7, 2026 పేజీలు: 6


# బాన్సువాడ ఆసుపత్రికి రాష్ట్ర పురస్కారం



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 06. (ప్రజాజ్యోతి) ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపిన ఆరోగ్య శాఖ సిబ్బందిని, మరియు ఆసుపత్రులను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.ప్రభుత్వ ఆసుపత్రి లో ఎక్కువ కాన్పులు నిర్వహించిన బాన్సువాడ ఆసుపత్రి ఉత్తమ ఆసుపత్రి గా ఎంపికైంది. రవీంద్ర భారతి లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నేడు రాష్ట్ర వైద్య మరియు



## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరులో

# అన్యాయం

- ప్రభుత్వ ఉద్యోగికి ఇల్లు కేటాయింపుపై విమర్శలు
-అర్హులను పక్కనబెట్టి అనర్హులకు లబ్ధి... తహసీల్దార్, ఇందిరమ్మ కమిటీపై ప్రజల ఆగ్రహం



రాజంపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరులో అన్యాయం జరుగుతోందంటూ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన పేదలను పక్కనబెట్టి అనర్హులకు లబ్ధి చేకూర్చుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రత్యేకంగా ఒక ప్రభుత్వ ఉద్యోగి (టీచర్)కు



# భలే మజా ఐస్ ఆపిల్స్

-ఎండ తీవ్రతకు వేడిని తగ్గించే చల్లటి ముంజలు
- వేసవి తాపానికి ఉపశమనం
- ఆరోగ్య ప్రయోజనాలు చాలా మేలు ఈ ముంజలు



**సదాశివనగర్, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)** తాటి ముంజలు వేసవిలో దొరికే అత్యంత ఆరోగ్యకరమైనవి, చలువ చేసే తాటి ముంజలు ఇవి నీటి శాతం, ఎక్కువ విటమిన్లు తాటి ముంజలో పుష్కలంగా లభిస్తాయి (ఎ,బి, సి), మరియు ఖనిజాలు కాల్షియం, పొటాషియం,జింక్ సమృద్ధిగా కలిగి ఉంటాయి,



## వడ్ల కొనుగోలు కేంద్రాలపై ఆగ్రహం...

### రైతుల తరఫున బీజేపీ ఆందోళన హెచ్చరిక

నిజామాబాదు రూరల్: ఏప్రిల్, 6 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండల కేంద్రంలో రైతుల సమస్యలపై స్పందిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చౌటుపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడిచినా ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాలతో రైతులు ఇప్పటికే నష్టపోతుండగా, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారుల చేతిలో దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. క్వింటాల్‌కు కేవలం ?1900 తక్కువ ధరకు వడ్లు అమ్ముకునే పరిస్థితి నెలకొనడం బాధాకరమని పేర్కొన్నారు.
ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు సర్వే నిర్వహించి తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



లేని పక్షంలో రైతుల తరఫున భారీ స్థాయిలో ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు గుర్రం సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్పల్లి బాబురావు, బిజెపి మండల అధికార ప్రతినిధి రంజిత్ రెడ్డి, సీనియర్ నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు లింభాగౌడ్, తూంపల్లి సర్పంచ్, బచ్చు మారుతి, మాద రాజేందర్, తాళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్, చెరుకుపల్లిశ్రావణ్ అన్నేలాదేవి లింగం, కుమ్మరి గంగాధర్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గరికి జైలు...

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్06 :**



బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపించిన ముగ్గురికి జైలు శిక్ష ఖరారు అయినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. మద్యం సేవించి పట్టణంలో వాహనం నడిపిన కేసులో బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామానికి చెందిన వై వెంకటరమణకు పదివేల రూపాయల జరిమానాతో పాటు నాలుగు రోజుల జైలు శిక్ష , రాకసిపేట్ కు చెందిన బాలచందర్ కు పది వేల రూపాయల జరిమానాతో పాటు రెండు రోజుల శిక్ష, అబ్దుల్ గఫార్ కు నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి సోమవారం తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడపరాదని ప్రమాదాలకు గురి కావద్దని తాగి వాహనాలను నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు.

## 35.క్వింటాలపిడిఎస్ రైస్ పట్టివేత..

ప్రజా జ్యోతి బోధన్ రూరల్.ఏప్రిల్. 6.
నిజాంబాద్ జిల్లా బోధన మండలంలోని యువర్ గార్డెన్ దగ్గర సోమవారం ఉదయం 7 గంటల. సమయంలో రెండు ఆటో ట్రాలీలను 35 పిడిఫ్ రైస్ నిజామాబాద్ నుండి అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తుండగా బోధన్ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై భాస్కరాచారి వారి బృందంతో రైస్ డి సి యం పట్టుకొని. డిప్యూటీ తాసిల్దార్ హనుమన్లుతో పంచనమ్మ చేశారు. అనంతరం బోధన్ టౌన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



### ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్



**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 6.**
నిజామా బాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఒకటో వార్డులో కౌన్సిలర్ గా గెలిచిన లక్ష్మీ రామ్మూర్తి హైదరాబాదులో ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి గారిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సుదర్శన్ రెడ్డిని కలిసిన అనంతరం తమ వార్డులో పనులు ఎప్పటికప్పుడు చేయించాలని మన ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా చూడాలని ఏటువంటి సమస్య రాకుండా తాము దగ్గరుండి చూడాలని ఆయన అన్నారు లక్ష్మీ రామ్మూర్తి వెంట. ఆచన్ పల్లికి చెందిన రవి వారి వెంట ఉండి ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారిని కలవడం జరిగింది

### ఫసల్ బీమ యోజన పాటిస్తారా..పంటనష్టం కట్టిస్తారా?

**దర్పల్లి:ఏప్రిల్/ 06 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ ధర్పల్లి మండల పరిధిలో ని ధర్పల్లి కృష్ణా మందిర్, రేకులపల్లి, దుబ్బాక,చల్లగరిగే, మైలారం, డి బి తండా, ఎస్ బి తండా, దమన్న పేట్, సీతాయిపేట్ గ్రామాలలో,శనివారం అర్ధరాతి కుసిరిన వడగళ్ల వానతో వరి పంట నేలమట్ట మైనది,ఆరుగాలం కష్టపడి పండించిన రైతు కష్టం భూమిపాలైంది విద్యుత్ ట్రాన్స్ఫారాలు విద్యుత్ స్తంభాలు మామిడి తోటలు నువ్వు పంట ఏమి మిగలకుండా మొట్టమూడి చేసింది రైతులు తమ పంటలను చూసి ఆయనకు మొరపెట్టుకున్న రూ రైతు వసల్ బీమా పాటిస్తే ఈ కష్టం ఉండేది కాదు కదా ఇప్పటికైనా రైతు నష్టం 50 వేల వరకు ఉంటుంది అధికారులతో సర్వేలు నిర్వహి ంచి నష్టపోయిన ప్రతి రైతుకు నెల రోజుల్లో పరిహారం ఎకరానికి 50,000 చొప్పున ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు పంట నోటికొచ్చిన పంట చేతుల నుంచి జారిపోఉందని పిల్లాడి చదువుల కోసం చేసిన అప్పులు కూతురు పెళ్లి చేసేది కాదు కదా పంటకు పెట్టిన పెట్టుబడి ఉండడం లేదని రైతులు వాపోయారు ఈ కార్యక్రమంలో దర్పల్లి మండలబిజెపి అధ్యక్షులు జీర్ర మైపాల్ యాదవ్,రాజమల్లు, కర్రోల్ల శ్రీకాంత్, మురళి గౌడ్, రాజశేఖర్, పసుల బాబు, శ్రీను, అచ్యుత్, రాహుల్, మున్న.తదితరులు పాల్గొన్నారు



## బాన్సువాడ ఆసుపత్రికి రాష్ట్ర పురస్కారం

ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ చేతులమీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు డిసిహెచ్ఎస్ డా. విజయ భాస్కర్ అవార్డు అందుకోనున్నారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ ద్వారా ఇట్టి సమాచారాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు డిసిహెచ్ఎస్ డా.విజయ భాస్కర్ అందుకున్నారు.అవార్డు బాధ్యతను పెంచింది: డా. విజయ భాస్కర్.బాన్సువాడ ఆసుపత్రి కి రావడం చాలా సంతోషకరమని డా. విజయ భాస్కర్ తెలిపారు.ఆసుపత్రి లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి కి ఈ అవార్డు అంకితమిస్తున్నట్టుగా ఆయన తెలిపారు.ఆసుపత్రి పురోభవృదిలో అనునిత్యం తమ వెంట ఉండే ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కి,కలెక్టర్, ఆశిష్ సంగ్వాన్ కి, సబ్ కలెక్టర్. కిరణ్మయి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరులో అన్యాయం

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘటనపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సరైన అర్హతలు పరిశీలించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్‌లు కూడా సమగ్ర విచారణ చేయకుండా లబ్ధిదారుల ఎంపికలో నిర్లక్ష్యం ప్రదర్శించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిజమైన పేదలు ఇళ్ల కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్లు కేటాయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అఖిలపక్ష నాయకులు కూడా స్పందిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని చెబుతున్నప్పటికీ, స్థానికంగా జరుగుతున్న పరిణామాలు ఆ హామీలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ రాజంపేట మండలంపై ప్రత్యేక దృష్టి సారించి, జరిగిన అన్యాయంపై విచారణ జరిపి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

## భలే మజా ఐస్ ఆపిల్స్

ఇవి చిన్నపిల్లల నుంచి మొదలుకుంటే పెద్దవారి వరకు శరీరానికి చల్లదనాన్ని, శక్తిని అందిస్తాయి.డీహైడ్రేషన్‌ను తగ్గించడం నుండి ఉపశమనం కలిగించడంలో ఇవి సహాయపడతాయి.తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ నోరూరిస్తాయి.
ఎండాకాలంలో స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే అది తాటి ముంజలే అని అంటుంటారు ప్రజలు అందుకే తాటి ముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో వైద్యులు సైతం తాటి కల్లుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెప్తుంటారు. ఇదో రకాల క్యాన్సర్ వ్యాధులకు కూడా ప్రయోజనం ఉందని వైద్యులు తెలిపారు. శరీరానికి రోగ నిరోధక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తాయి. ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛమైన తాటికల్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలని పెద్దలు చెబుతుంటారు. ఇప్పుడు తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్లతెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. చెప్పాలంటే కల్తీలేనివి, స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే.. అది తాటి ముంజలే అని చెప్పొచ్చు. అందుకే తాటిముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో శరీరం చాలా త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. అలాంటి పరిస్థితుల్లో తాటిముంజలు శరీరాన్ని హైడ్రేట్ గా మారుస్తాయి.డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తాటి ముంజలను తినాలని నిపుణులు చెబుతుంటారు. మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. స్థూలకాయంతో బాధపడేవారు తాటిముంజలను తినాలి. శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి.దాంతో రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.
కామారెడ్డి చుట్టుపక్కల జిల్లాల నుండి తీసుకొచ్చి జిల్లా కేంద్రంలో వ్యాపారస్తులు గ్రామాలలో అమ్మకాలు జరుపుతుంటారు. పట్టణ ప్రజలే కాక గ్రామాల ప్రజలు కూడా ఎంతో ఇష్టంగా తింటుంటారు. వ్యాపారస్తులకు ఉపాధి కూడా కలుగుతుంది. ఇతర మండలాలకు వెళు తూ ఉపాధి పొందుతున్నారు.సుమారు డజన్ రూ.ముంజలు 100/- 120/- పెట్టి ఆహార ప్రియులు కొనుగోలు చేస్తున్నారు.

# దేవునిపల్లిలోని కల్కి నగర్ కాలనీలో జూదం స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

- 9 మంది అరెస్ట్
-రూ. 26,770 నగదు, 8 వాహనాలు, 9 మొబైల్స్ స్వాధీనం.
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 06. (ప్రజాజ్యోతి)
జూదం అనేది కేవలం ఒక ఆట కాదు, అది జీవితాలను చిన్నాభిన్నం చేసే ఒక మహమ్మారి. క్షణికమైన ఆశతో, కష్టపడకుండా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో జూదం వైపు అడుగులు వేసే వారు తమ బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. ఒక్క రూపాయి గెలిస్తే వంద రూపాయలు పోగొట్టుకునే ఈ వ్యసనం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. సమాజంలో గౌరవాన్ని కోల్పోవడమే కాకుండా, మానసిక ప్రశాంతతను, ఆర్థిక స్థిరత్వాన్ని జూదం దూరం చేస్తుంది. ముఖ్యంగా యువత ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి, కష్టార్జితాన్ని నమ్ముకున్నప్పుడే గౌరవప్రదమైన మరియు సుఖమయమైన జీవితం సాధ్యమవుతుంది.
వివరాల్లోకి వెళ్తే: కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం.రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు దేవునిపల్లి పోలీసులు జూదరులపై ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు కల్కి నగర్ ప్రాంతంలో సాగుతున్న జూదం స్థావరంపై స్పెషల్ టీమ్ మరియు దేవునిపల్లి పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో జూదం ఆడుతున్న 9 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో నిందితుల నుండి భారీగా నగదు మరియు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ. 26,770 నగదుతో పాటు, 9 మొబైల్ ఫోన్లు, 6 స్కూటీలు మరియు 2 కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులందరినీ దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఏ రూపంలోనైనా సరే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. జూదం, పేకాట, బెట్టింగ్ వంటి అసాంఘిక పనులు ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీయడమే కాకుండా సామాజిక అశాంతికి కారణమవుతున్నాయని జిల్లా ఎస్పీ అన్నారు. ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో తప్పుదారులను ఎంచుకుని తమ విలువైన భవిష్యత్తును పాడుచేసుకోవద్దని, కష్టపడకుండా ఏదీ సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.అక్రమ కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచి ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఎక్కడైనా ఇలాంటి పనులు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తోట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన



రామారెడ్డి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి గ్రామంలో తోట్ల ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కి ఆలయ కమిటీ వాళ్లు స్వాగతం చెప్పడం జరిగింది. ఆలయ పూజారి అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేందర్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించి తదుపరి ఘనంగా సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ భానురి సర్సారెడ్డి, నారెడ్డి దశరథ్ రెడ్డి,నారాయణరెడ్డి, ల్యాగల మహిపాల్, కడెం శ్రీకాంత్, అరగొండ ప్రసాద్ పడిగేల శ్రీనివాస్ , పోతునూరి ప్రసాద్, రాజు, స్వామి,రాజయ్య, జంగం లింగం, రాజులు, స్వామి, బిట్లరవి,ఓడ్డే రవి, దొనకంటి రమేష్ గౌడ్, ప్రజలు, భక్తులు, కాలనీవాసులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై జిల్లా సిసిఎస్ పోలీసుల దాడి

## - 12 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 06. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో జిల్లా సి.సి.ఎస్ పోలీస్ బృందం విశ్వసనీయ సమాచారంతో నిర్వహించిన దాడిలో రేషన్ బియ్యం అక్రమ నిల్వను గుర్తించి స్వాధీనం చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే, కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో షేక్ ఆధిల్ (తండ్రి: షేక్ యూనుస్) పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నాడనే సమాచారం అందడంతో సి.సి.ఎస్ (సిసిఎస్) పోలీసులు వెంటనే దాడి నిర్వహించారు. ఈ దాడిలో సుమారు 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితుడిపై కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించడం తీవ్రమైన నేరం. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదు. ఎవరు అయినా సరే కఠిన చర్యలు తప్పవు," అని హెచ్చరించారు.
అలాగే ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, రేషన్ బియ్యం అక్రమ రవాణా లేదా నిల్వలపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.



# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం.



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్6(ప్రజాజ్యోతి);
నాగిరెడ్డిపేట మండలం గోలి లింగాల గ్రామంలో ఇద్దరు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు గ్రామ సర్పంచ్ రోజాబాబు సోమవారం గృహప్రవేశం చేశారు. గ్రామానికి చెందిన గాలిపురం రామాంజమ్మ, మరియు పిట్ల నవనీత లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కాగానే అట్టి ఇండ్లకు గ్రామ సర్పంచ్ అధికారులు పూజలు చేసి గృహ ప్రవేశం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీవో సురేందర్,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఉపసర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ శివకుమార్, పంచాయతి కార్యదర్శి సంతోష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎన్ ఫార్మా,సిగ టెక్నాలజీస్ వారి జాబ్ మేళా

కామారెడ్డి ఆర్సి ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎన్ ఫార్మా మరియు సిగ టెక్నాలజీస్ హైదరాబాద్ కంపెనీలు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఇట్టి జాబ్ మేళా కు అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు.వారికి రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించి సుమారుగా 50 మంది అభ్యర్థులు ఎం.ఎస్.ఎన్ ఫార్మా కంపెనీకి ఎంపిక కావడం జరిగిందని మరియు ఐటిఐ కంపెనీకి అభ్యర్థులు నలుగురు హైదరాబాద్ కి ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ జయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, ఐటిఐ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రెటరీ శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎన్ ఫార్మా హెచ్.ఆర్. సీతారాం శిరీష,రవి, కళాశాల సిబ్బంది సంతోష్ రెడ్డి, సాయినాథ్, ప్రవీణ, యోగిత, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీతారాం, ఎంపిక చేయబడిన అభ్యర్థులకు ఉద్యోగ శిక్షణతో పాటు వారి సౌజన్యంతో డిగ్రీ విద్యను అందిస్తామని తెలియజేశారు. మరియు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రటరీ చెల్లాపురం శ్రీకాంత్ ఎంపీసీ చదివి ఈపీసెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత ఇంజనీరింగ్ విద్యా హాస్టల్ వసతి కల్పిస్తామని మరియు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డి లో నిర్వహిస్తామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తు కార్యక్రమాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తమ కళాశాల ముందంజలో ఉంటుందని మరియు విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్ పైన శిక్షణ ఇస్తామని డిజిటల్ బోధన చేస్తామని తెలియజేశారు. జిల్లా నోడల్ అధికారి సలాం ధన్యవాదాలు తెలియజేస్తూ అభ్యర్థులు మంచి నైపుణ్యాలను నేర్చుకోవాలని ఉద్యోగాలు సంపాదించాలని వారికి స్ఫూర్తి నింపారు.




# సర్పంచ్‌కు ఘన సన్మానం

మాచారెడ్డి ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)
మాచారెడ్డి మండల కేంద్రంలోనిగజ్యా నాయక్ తండా ఆరో వార్డులో బోర్ వేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్ కి కాలనీవాసులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. వార్డు లో కరెంటు స్తంభాల హై వోల్టేజి సమస్యలను కూడా పరిష్కరించాలని ఆరో వార్డు కాలనీ వాసులు కోరారు. సర్పంచ్ ఇట్టి విషయాన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో ఆరోవార్డు మెంబెర్ షేక్ ఎజాజ్, మాజీ వార్డ్ మెంబర్ షేక్ నూర్జహాన్, లింగం,లింబాద్రి, అంజి,సురేష్,అబ్దుల్, రాజు, నర్సింహచారి, తదితరులు పాల్గొన్నారు.



# రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

రామారెడ్డి ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మండల ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్, వ్యవసాయ అనుబంధ రంగాల మంత్రి ఆదేశాల మేరకు గ్రామ అభ్యుదయ రైతులకు, యువ రైతులకు మరియు మహిళా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటలకు సంబంధించిన సమాచారాన్ని శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమానికి రైతులు రావాలని తెలిపారు.ప్రతీ వారం రామారెడ్డి మండలం హెడ్ క్వార్టర్ రైతు వేదికలో రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) ఎపిసోడ్ నెంబర్-89 ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 11.30 గంటల వరకు ఉంటుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రముఖ శాస్త్రవేత్తలు అందించే విషయాలు యూరియా మొబైల్ ఆప్ ద్వారా ఎరువు బస్తాలు బుక్ చేసే విధానం అవగాహన, యూరియాను తగిన మోతాదులో వాడటం, మరియు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ప్రకృతి వ్యవసాయంలో అభ్యుదయ రైతు విజయగాథ ఉసిరికపల్లి బాలేష్ శివంపేట మం, మెదక్ జిల్లా నుండి ప్రత్యక్ష ప్రసారం. తెలంగాణ




రాష్ట్రంలో సన్న వరి రకాలును ప్రోత్సహించడం,ప్రత్యక్ష ప్రసారం ద్వారా నానో యూరియా వాడిన అనుభవం,శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖీ మరియు వారి సందేహాల నివృత్తి చేయడం లాంటి కార్యక్రమాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నివృత్తం చేయడానికి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# ప్రేమ పేరుతో మోసాలకు జాగ్రత్త

### ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన

గాంధారి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లపై జరుగుతున్న నేరాలు, ప్రేమ పేరుతో మోసాలు, సైబర్ నేరాలు, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు వివరించారు.జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం పాటలు, నాటికల ద్వారా విద్యార్థినులకు చైతన్యం కల్పించింది. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని, మహిళలు, బాలికలు సమస్యలు ఎదురైతే షీ టీమ్ నంబర్ 8712686094ను సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. చిన్న తప్పిదాలు జీవితంపై తీవ్ర ప్రభావం




చూపుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీలు ప్రభాకర్, సాయిలు పాల్గొన్నారు. ఏహెచ్‌టీయూ పీసీ రాజేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ కె. శిల్ప, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సీలో హెచ్ పివి టీకా కార్యక్రమం విజయవంతం

- -14 సంవత్సరాల వయస్సు బాలికలకు 26 గురికి టీకాలు
- -ప్రారంభం నుంచి నేటి వరకు 53 మంది బాలికలకు టీకాలు పూర్తి
- -ఆశ డే నిర్వహణ, ఆశలకు చీరల పంపిణీ






సదాశివనగర్, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం హెచ్ పివి టీకా కార్యక్రమం విజయవంతం. ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అస్మ ఆఫ్రిన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 14-15 సంవత్సరాల వయస్సు గల ఆడ పిల్లలు ఈ టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని, ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నేటి వరకు 53 మంది బాలికలకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు టీకాలు అందించారు. తదనంతరం ఆశా డే కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఆశ వర్కర్ సేవలను గుర్తిస్తూ వారికి చీరలు పంపిణీ చేశారు. సిహెచ్ఓ నాగరాజు. ఏఎన్ఎంలు మరియు ఆశ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం



రామారెడ్డి ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండలం లోని పోసానిపేట్ గ్రామంలో బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కురుమ యువ చైతన్య సమితి జిల్లా టీం మరియు కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చెలిమేటి గంగాధర్ కురుమ కేవైసీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబల్ల సాయి నిఖిల్ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్ల గంగాధర్,తొలి గౌరవ అధ్యక్షుడు కందూరి చంద్రశేఖర్ జిల్లా తొలి అధ్యక్షుడు చేకూరి రజినీకాంత్ జిల్లా కార్యదర్శి భాస్కర్ జివిఎం విటల్,రెడ్డి మల్లేష్, దేవరాజ్,సాయి,శేఖర్, సురేష్, రాజు కేవైసీఎస్ టీం సభ్యులు కుల పెద్దలు రవి, బాలమల్లు, రాజయ్య, సంతోష్,రవి, సంఘ సభ్యులు, ప్రజలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది: నార్ల శ్రీనివాస్



బాన్సువాడ/బీర్కూర్ ఆర్ సి ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి
అయన చదువుకున్న గ్రామానికి ఎంతో కొంత తన వంతు సహాయం చేయాలనే ఆలోచనతో నార్ల శ్రీనివాస్ బీర్కూర్ ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు స్కూలు బ్యాగులు, వాటర్ బాటిల్, ప్లేటు, గ్లాసు, పెన్సిల్ ,పెన్ను, ప్యాడ్ ఇలా దాదాపు 18 వస్తువులు ఇవ్వడం జరిగింది నార్ల శ్రీనివాస్ తన సొంత డబ్బులతో ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులకు దాదాపు 26 వేల రూపాయలు విలువ చేసే వస్తు వులను అందజేశారు. ఈ సందర్భంగా నార్ల శ్రీనివాస్ కు ఎం ఈ ఓ వెంకన్న,ఉపాధ్యాయులు మేకల విట్టల్ , మాజీ ఎంపీపీ రఘు,గ్రామస్తులు అభినందించారు.

## రాంపూర్ గడ్డలో ఘనంగా కుస్తీ పోటీలు

గాంధారి, ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి)
గాంధారి మండలం రాంపూర్ గడ్డలో సోమవారం కుస్తీ పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామ యువతలో క్రీడా ప్రోత్సాహం పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో పలువురు క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు.చివరి కుస్తీ పోటీలో విజేతకు రూ.3,000 నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ హేమ్లా నాయక్, ఉపసర్పంచ్ సల్మాన్ హాజరై విజేతలను అభినందించారు.పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని పోటీలను ఆసక్తిగా వీక్షించారు.



# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

## గాంధారిలో జెండా ఆవిష్కరణ, సంబరాలు

**గాంధారి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ ఎదిగిందని, అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి సంబరాలు నిర్వహించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పోతంగల్ కిషన్ రావు, మండల మాజీ అధ్యక్షుడు సాయి బాబా, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్, తిమ్మాపూర్ ఉప సర్పంచ్ సంజీవులు,



గాంధారి టౌన్ అధ్యక్షుడు గంగి రమేష్, మాలికరావు, శేఖర్, సుధాకర్, మజిరామ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

ఇస్రోజీవాడి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ స్వయంగా పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ కల్పన, వాణి సురేష్ మరియు వార్డ్ సభ్యులు అజీజ్, ప్రణీత్, కరోబర్ కొప్పుల రాకేష్, దుబ్బాక రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. వారు గృహాల నిర్మాణ స్థలాలను సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, పేదల గృహ అవసరాలను తీర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామ ప్రజలు కూడా ఈ



పథకంపై సంతోషం వ్యక్తం చేస్తూ, త్వరితగతిన ఇండ్లు పూర్తి చేసి అందజేయాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులపై స్పష్టత పెరిగి, ప్రజల్లో విశ్వాసం మరింత బలపడింది.

# కొట్టాలపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కామారెడ్డి రూరల్ 6 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం కొట్టాలపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలో రైతుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో స్థానిక రైతుల్లో ఆనందం వ్యక్తమైంది.

ఈ సందర్భంగా లక్ష్మి రాజా గౌడ్ మాట్లాడుతూ, రైతులు తమ పండించిన ధాన్యాన్ని సరైన ధరకు విక్రయించుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం పాలకవర్గం సభ్యులు, సిబ్బంది, ఏపిఎం శ్రీనివాస్, సిసి విశ్వనాథం, సిఏ లింగం తదితరులు పాల్గొన్నారు. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కేంద్రం ప్రారంభోత్సవాన్ని సాక్షిగా చూశారు.కొనుగోలు కేంద్రం ఏర్పాటు వల్ల రైతులు తమ ధాన్యాన్ని గ్రామంలోనే విక్రయించుకునే అవకాశం



లభించడంతో పాటు, మధ్యవర్తుల సమస్యలు తగ్గుతాయని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కేంద్రం ద్వారా రైతులకు తక్షణ చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మొత్తంగా, కొట్టాలపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులకు పెద్ద ఊరటగా నిలవగా, వ్యవసాయ రంగానికి మద్దతు పెరిగిందని గ్రామ ప్రజలు అభినందించారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసం పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు కొండగోని రవి జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింలు, వార్డ్ సభ్యులు తోట రవి, మంగళ్ శ్యామ్, సీనియర్ నాయకులు తోట భాస్కర్, నరసింహారెడ్డి, రామ్ భూపాల్, సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలకు సేవ చేయడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## నేరల్ తండాలో బాలుడిపై వీధి కుక్క దాడి

**గాంధారి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**



గాంధారి మండలం లోని నేరల్ తండాలో సోమవారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఇంటి ముందు ఆడుకుంటున్న రెండేళ్ల బాలుడిపై వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తండాకు చెందిన జెమిని బాయ్, బాల్ సింగ్ దంపతుల రెండేళ్ల కుమారుడు ఉదయం ఇంటి ఆవరణలో ఒంటరిగా ఆడుకుంటున్నాడు. ఈ సమయంలో అటుగా వచ్చిన ఓ వీధి కుక్క ఒక్కసారిగా బాలుడిపై దాడి చేసి గాయపరిచింది. బాలుడి అరుపులు విన్న తల్లి వెంటనే బయటకు వచ్చి, స్థానికుల సహాయంతో కుక్కను తరిమికొట్టింది.తీవ్రంగా గాయపడిన బాలుడిని వెంటనే గాంధారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది.ఈ ఘటనతో తండాలో భయాందోళనలు నెలకొన్నాయి. గ్రామంలో పెరుగుతున్న వీధి కుక్కల బెడదపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## అంగన్వాడి సెంటర్ కి ఫ్యాన్ వితరణ



**రామారెడ్డి ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో సోమవారం గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, గ్రామ కార్యదర్శి సత్యవతి అయితే వేసవికాలం సమీపిస్తున్న సందర్భంగా చిన్న పిల్లలకి ఇబ్బందిగా ఉండడం గమనించి చిన్నపిల్లల కోసం ఫ్యాన్ వితరణ చేయడం జరిగింది.అంగన్వాడి టీచర్ సృజన, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్సైకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

**సదాశివనగర్, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**

ఎస్సై పుష్పరాజ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ శిరీష-రవి.కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై పుష్పరాజ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించి శాలువా అలంకరణ పుష్పగుచ్ఛం తో శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ మండలంలో ప్రజల అన్ని సమస్యలపై స్పందిస్తూ విధులు నిర్వహిస్తూ యువత మంచి నడవడిక కు సూచనలు ఇస్తూ ఎల్లవేళలా ప్రజల సమస్యలను తెలుసుకొని సమస్యలు పరిష్కరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. డిపార్ట్మెంట్ లో మునుముందు పై స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్నేహబంధం తదితరులు పాల్గొన్నారు.



# క్యాసంపల్లి తండాలో అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన





**కామారెడ్డి రూరల్ 6 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండాలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల కోసం అన్నప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగుతూ, గ్రామంలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రసన్న చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీపీవో బలరాం, గ్రామ పంచాయతీ సెక్రెటరీ అంగన్వాడి టీచర్ సుకన్య, ఇతర సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. చిన్నారులకు మొదటి అన్నం పెట్టే ఈ సంప్రదాయ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు ఆనందంగా నిర్వహించడంతో పాటు పిల్లల భవిష్యత్తు మంచి దిశగా సాగాలని ఆశీర్వదించారు. అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన ఈ అన్నప్రసన్న కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపగా, చిన్నారుల పట్ల సమాజం చూపిస్తున్న శ్రద్ధను ప్రతిబింబించింది. గ్రామస్థులు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరారు.

# గాంధారి కేజీబీవీ విద్యార్థినులకు ఉచిత కంటి పరీక్షలు

## సర్పంచ్ రేణుక -సంజీవ్ ఆధ్వర్యంలో కళ్లద్దాల పంపిణీ

**గాంధారి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో సోమవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్య బృందం విద్యార్థినులకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందజేశారు. పాఠశాలలో మొత్తం 263 మంది విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించగా, వారిలో 21 మందికి దృష్టి లోపం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఇందులో 19 మంది విద్యార్థినులకు తక్షణమే ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. మిగతా వారికి త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారిణి శిల్ప మాట్లాడుతూ విద్యార్థినులు చదువులో మెరుగైన ఫలితాలు సాధించాలంటే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ముఖ్యంగా కంటి చూపు పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం



అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక-సంజీవ్ యాదవ్, వైద్యులు ఇస్మత్ అలీ, హరికిషన్, ఫార్మాసిస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ, వైద్య సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు అరికట్టేది ఎవరు సరిహద్దు దాటి వస్తున్న పట్టింపు లేదా..

**ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్ 6..**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని మంజీరా ప్రాంతాల నుంచి అడ్డు అదుపు లేకుండా ఇసుక రవాణా జరుగుతుంది ఎస్.గి నుండి సాలూరు మీదుగా ప్రతిరోజు రాత్రి 12 గంటల నుండి ఉదయం తెల్లవారు 4 గంటల వరకు టిప్పర్ల ద్వారా టర్నల ద్వారా అక్రమ ఇ స్కు దందా నడుస్తూనే ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇసుక రవాణాను అరికట్టే అధికారులు స్పందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి ఇసుకను అరికడతామని పదే పదే ఉన్నతాధికారులు చెబుతున్న ఇప్పటివరకు అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోధన్ తాసిల్దార్ విట్టల్ ఉదయం నాలుగు గంటలకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక డంపర్ ను.ఆ ర్ ఐ. లతో కలిసి ఇసుక డంపర్ ను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు సాలు రా మీదుగా వస్తున్న ఇసుక టిప్పర్లను సాలువల తాసిల్దార్ ఆ రైలు పట్టించు కోకపోవడం బోధన్ తాసిల్దార్ విట్టల్.ఆ ర్ ఐ.కలిసి వాహనాలను పట్టుకోవడం ఏంటని ప్రజల ఆశ్చర్యపోతున్నారు. సాలూరులో పనిచేస్తున్న ఎమ్మార్వో ఆర్ఐలు ఎందుకు పట్టించుకోవడంలేదని పలు ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి బోధన్ తహసిల్దార్ వస్తే ఇసుక అక్రమ రవాణా అడ్డుకునేది లేదని స్థానికులు చర్చించుకుంటున్నా రు అడపాదడపా బోధన్ తాసిల్దార్ విట్టల్ గారే అక్రమ ఇసుక రవాణా వాహనాలను పట్టుకుంటున్నారని. ఇటీవల బోధన్ ఆర్ఐ నాగేశ్వరరావు ఇసుక మాఫియా చర్యలు విమర్శలకు దారితీశాయని ఇప్పటికైనా ఉన్నత అధికారులు పట్టించుకుని ఇసుక అక్రమ రవాణా దందాపై ఉక్కు పాదం మోపాలని అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



# క్రీడాదుస్తుల వితరణ



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్6(ప్రజాజ్యోతి)**

నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామంలోని క్రీడాకారులకు కబడ్డీ క్రీడా దుస్తులను మండల బీజేపీ నాయకురాలు కొండ మీరతాయి వితరణ చేసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ యువత మత్తుకు బానిస కాకుండా క్రీడమైదానానికి దగ్గరగా ఉండాలని ఉద్దేశంతో ఈ డ్రెస్ కోడ్ వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మేదరి సత్యం సీనియర్ నాయకులు కల్లంపేట సంతోష్, క్రీడాకారులు చెట్టిబాబు,బాబు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఆటో బైక్ ఢీ.

## ఒకరికి తీవ్ర గాయాలు..,



**ప్రజా జ్యోతి.బోధన్ ఏప్రిల్ 06 :**

బోధన్ పట్టణంలోని పాండు ఫారం వద్ద సోమవారం ఆటో బైక్ ఢీకొన్న ఘటనలో పాండుఫారం కు చెందిన బోయి శాంతారాం తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి బోధన్ 108 కు సమాచారం అందించగా సకాలంలో అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటీ లక్ష్మణ్, పైలట్ కేశవ్ కుమార్ లు ప్రథమ చికిత్స చేసి బోధన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉంధని నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బందిని వైద్యులు కుటుంబసభ్యులు అభినందించారు.

# కల్దుర్కి గ్రామము లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**ప్రజా జ్యోతి, బోధన్ ఏప్రిల్ 06..**

బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ప్రధాన కార్యదర్శి జంగం వెంకటేష్, ఉపాధ్యక్షులు సాయిలు బండారుపల్లి, భాస్కర్ రెడ్డి, నేలం శ్రీనివాస్, సిరిగిరి అశోక్, గంగా కిషన్, ఆలూరి అశోక్ పటేల్,చాందు, మహేష్ కులకర్ణి, సీనియర్ నాయకులు లక్ష్మీ రాజన్న, జ్యోతిశంకర్, వార్డ్ మెంబర్లు యోగిత, భావన, అనిత, రామ్, మహేష్‌లతో పాటు బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు, పాల్గొన్నారు.



# సిరికొండలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**నిజామాబాదు రూరల్: ఏప్రిల్, 6 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు లింబా గౌడ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ అని పేర్కొన్నారు. కేంద్రంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు దిశానిర్దేశంగా నిలుస్తున్నాయని అన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని మరింత బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడం లక్ష్యమని, ప్రతి కార్యకర్త గ్రామ గ్రామానికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ్, ప్రధాన కార్యదర్శి ధర్పల్లి బాబురావు, బీజేవైఎం ప్రెసిడెంట్ మధు, బిజెపి మండల అధికార ప్రతినిధి రంజిత్ రెడ్డి, సీనియర్ నాయకుడు మాజీ



మండల అధ్యక్షుడు లింబ గౌడ్, తూంపల్లి సర్పంచ్, బచ్చుమారుతి, మాద రాజేందర్, తాళ్ల శ్రీనివాస్, శ్రావణ్ అన్నేలదేవి లింగం, కుమ్మరి గంగాధర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మైనింగ్ మాపియా పై ఉక్కుపాదం

## అక్రమ మొరం తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు
## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ఆర్మూర్ ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి**
అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు, రవాణా జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం అక్రమ మొరం, ఇసుక తవ్వకాలు, రవాణాపై గట్టి నిఘా కొనసాగిస్తున్నాయని అన్నారు. ఇందులో భాగంగానే సోమవారం ఆర్మూర్ డివిజన్ పరిధిలోని నందిపేట పలుగుట్ట ప్రాంతంలో అక్రమ మొరం తవ్వకాలు జరుపుతున్నారనే పక్కా సమాచారంతో సీసీఎస్ పోలీసులు సోమవారం దాడి జరిపారని తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరుపుతున్నారని గుర్తించి, స్థానిక తహసీల్దార్ సంతోష్ రెడ్డికి సమాచారం అందించగా, ఆర్.ఐ దివ్య అక్కడికి చేరుకుని పంచనామా నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా మొరం తవ్వకాల కోసం ఉపయోగిస్తున్న మూడు టిప్పర్లు,



రెండు జెసిబీలు, ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసి నందిపేట్ ఎస్ హెచ్ ఓ శ్యాంరాజ్ కు అప్పగించడం జరిగిందని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మొరం, ఇసుక తవ్వకాలు, రవాణాను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

## డిచ్‌పల్లి డబుల్ మర్డర్ కేసులో నిందితుడికి జీవిత ఖైదు

నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 6 (ప్రజా జ్యోతి )
నిజామాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన డిచ్‌పల్లి డబుల్ మర్డర్ కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. అడ్డమీది కూలి డబ్బుల విషయంలో జరిగిన వివాదం హత్యలకు దారి తీసిన ఈ కేసులో తుది తీర్పు వెలువడింది.
2021 ఆగస్టు 14న డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మామ, అల్లుడు, బామ్మర్ది కలిసి పనికి వెళ్లిన సమయంలో డబ్బుల విషయంలో తలెత్తిన వాగ్వాదం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో నిందితుడు కత్తి, ఆకు రాయి సహాయంతో మామ, బామ్మర్దిని దారుణంగా హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది.
ఈ కేసును ప్రారంభంలో సీఐ రఘునాథ్ విచారించగా, అనంతరం సీఐ వినోద్ రెడ్డి దర్యాప్తును వేగవంతం చేశారు. కర్ణాటకలో తలదాచుకున్న నిందితుడిని గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసు విచారణను చాకచక్యంగా ముందుకు తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధించారు.
ఈ కేసులో సోమవారం నిజామాబాద్ జిల్లా న్యాయమూర్తి శ్రీమతి జి.వి.ఎన్. భారత లక్ష్మి నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.2,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల జైలు శిక్ష విధించనున్నారు.
కేసు పరిష్కారానికి కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్, డిచ్‌పల్లి సీఐ వినోద్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి ఎస్సై గోవింద్, హెడ్ కానిస్టేబుల్ కే. కిషన్ తదితరులను పి. సాయి చైతన్య అభినందించారు.

## సోలార్ డ్రైయింగ్‌పై అవగాహన... రైతులకు కొత్త అవకాశాలు

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 6 (ప్రజా జ్యోతి )**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం కొండూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కూరగాయల అరుగులపై సోలార్ డ్రైయింగ్ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలకు ఆధునిక పద్ధతులపై వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమ్చూర్, టమాటా, చేపలు వంటి ఉత్పత్తులను సోలార్ పద్ధతిలో ఎండబెట్టడం ద్వారా ఎక్కువకాలం నిల్వ ఉంచడంతో పాటు విదేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు ఉన్నాయని నిపుణులు వివరించారు. సరైన తేమ శాతం పాటిస్తూ ఎండబెడితే ఉత్పత్తుల నాణ్యత పెరిగి మంచి ధర లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రహేజా కంపెనీ టెక్నికల్ పర్సన్, ఇక్రిశాట్‌కు చెందిన లక్ష్మీకాంత్, హర్యానా రాష్ట్రానికి చెందిన రవికాంత్ పాల్గొని సోలార్ డ్రైయింగ్ విధానాన్ని ప్రదర్శిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, డిపిఎం రచయ్య, జిల్లా ఏపీఎం రవి, సిరికొండ ఏపీఎం సువర్ణ, సీసీలు రాజేందర్, సత్యానంద్, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కొండాపూర్‌లో కఠిన నిర్ణయం...
### మాదకద్రవ్యాలు, కల్తీ ఐస్‌క్రీమ్‌లపై నిషేధం

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 6 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కీలక నిర్ణయం తీసుకుని ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చింది. గ్రామంలో ఐస్‌క్రీమ్ అమ్మే ఆటోలు, బండ్లకు ప్రవేశాన్ని పూర్తిగా నిషేధిస్తూ చర్యలు చేపట్టింది. ఇకపై 23 ఏళ్లలోపు యువతకు మాదకద్రవ్యాలు, సిగరెట్లు, గుట్కా, పాన్‌పరాగ్‌ల విక్రయం నిషేధించబడింది. అలాగే కల్తీ ఐస్‌క్రీమ్‌ల అమ్మకాలను కూడా పూర్తిగా అరికట్టాలని నిర్ణయించింది.
ఈ మేరకు గ్రామంలో కరపత్రాలను ముద్రించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రూ.5,000 జరిమానా విధిస్తామని గ్రామపంచాయతీ స్పష్టం చేసింది. గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

## హసకొత్తూర్ లో గంగపుత్ర నాలుగో వార్షికోత్సవం



**కమ్మర్ పల్లి ఏప్రిల్ 6 , ప్రజా జ్యోతి.**
కమ్మర్‌పల్లి మండలం హసకొత్తూర్ గ్రామంలో శివ గంగమ్మ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నాలుగో వార్షికోత్సవ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్రుల వల గొడుగు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు,వల గొడుగు సేవ విశేష ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఋత్విక్ వరణం బజారోహణ నిర్వహించి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పారు. గంగపుత్ర మహిళలు భక్తి భావంతో కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
చతుర్మండల ఆరాధన, కలశ స్నాపనం,108 గ్రామీ కళ్యాణం కోసం పశు పతి హోమాలు నిర్వహించారు. భజనలతో కూడిన భక్తి గీతాలు భక్తులను అలరించాయి. సాయంత్రం సంయుక్త కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా, భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

## బోధన్ బస్ డిపో నందు పనిచేసే డ్రైవర్లకు,కండక్టర్స్ కంటి పరీక్షలు

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 6..**
బోధన్ పట్టణంలో ఎన్ని పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లకు కన్నెపిల్లలకు లయన్స్ క్లబ్ వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది
మరియు క్లారికల్ , మెకానికల్ సిబ్బందికి, లయన్స్ భవాని ఆదర్శ క్లబ్ ద్వారా 66 మందికి ధీూ మరియు కంటి పరీక్షలు నిర్వహించి 6 గురిని లయన్స్ కంటి ఆసుపత్రికి సిఫారసు చేయడంజరిగింది. కావలసిన వారికి మెడిసిన్స్ ఎనర్జీ జ్యూస్ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిభిరాన్ని డిపో మేనేజర్ శ్రీ విశ్వనాథ్ గారు రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు ఈ కార్యక్రమం లో పావులూరి వంకటేశ్వర్రావు, క్లబ్ ప్రెసిడెంట్ శ్రీరామ్ అశోకకుమార్, సెక్రటరీ నల్లూరి లక్ష్మికాంత్, శ్రీకాంత్,నర్సింహారావు విట్టల్ రావ్ పాల్గొనడం జరిగింది. ఇట్టి కంటిపరీక్షలు లయన్స్ కంటి ఆసుపత్రి డాక్టర్ శ్రీ రంజిత్ గారు మరియు వారి సిబ్బంది హన్మంత్రావు, రఫీక్ లచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన డి ఎం.గారికి క్లబ్ ద్వారా సత్కరించడం జరిగింది.

